(శీ అర్జున్ రాజేశ్వరరావు పదవిలో ముఖ్యమంత్రి జరం 40కి తగ్గిపోయింది. (ప్రతిపక్షంలోని 39కి పెరిగింది. రెండు స్థానాలు ఖాళీగా వున్నాయి.

"ముఖ్యమంత్రి (శీ వీరేంద్రసింగ్ సమయం అయినట్లు తోచినట్లు మధ్యంతరానికి వస్తే మంత్రి పదవిని స్వీకరిస్తాను అన్నారు. ఆయనకు గవర్నరు చెప్పాలన్న ఉద్దేశ్యంతో మంత్రి పదవి స్వీకరణకు సమ్మతించాను. ముఖ్యమంత్రి నాకు మద్దతుకూడా ఇస్తానని చెప్పారు. కాబట్టి నేను అంగీకరించలేదు.

"ముఖ్యమంత్రి ఎత్తుగడలను బహిర్గత చేయడానికే నేను మంత్రి వర్గంలో చేరాను. అయితే మంత్రి పదవి ఆశించి కాదు." అని (శీ అర్జున్ రాత్రి పత్రికా (పకటనలో పేర్కొన్నారు.

టోక్యో విమానాశ్రయం వద్ద విద్యార్థుల, పోలీసుల ఘర్షణ

360 మందికిగాయాలు: శాటో వాషింగ్టన్ యాత్రకు మావో అనుకూలుల నిరసన

టోక్యో, నవంబరు 12:

జపాన్ (ప్రధాని ఇసాకు శాటో నేడు అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో చర్చలకుగాను యిక్కడినుంచి వాషింగ్టన్ బయలు దేరినప్పుడు విమానాశ్రయంలో జరిగిన సంఘర్షణలో 360 మందికిపైగా గాయపడ్డారు. 295 మంది విద్యార్థులు అరెస్టయినారు.

జపాన్ విద్యార్థి ఉద్యమ చరిత్రలో మొదటిసారి (ప్రదర్శకులు రాకుండా ఎలా నిరోధించినప్పటికీ ఇంతమంది విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోలేదు.

గాయపడ్డ 362 మందిలో 320 మంది పోలీసులని, 42 మంది విద్యార్థులని అధికార (ప్రతినిధి ఒకరు నేటి సాయంత్రం చెప్పారు.

(శీ శాటో విమానాశ్రయానికి కారులో వస్తుండగా ఈ సంఘర్షణలు జరిగాయి. విమానాశ్రయం సమీపాన ఉన్న రైల్వేస్టేషన్ వద్ద (ప్రధానమైన సంఘర్షణ జరిగింది. అక్కడ సుమారు వందలమంది విద్యార్థులు పోలీసుల బృందంపై దాడిచేశారు.

తమ నాయకుల్లో ఒకరు 'దాడి చెయ్యండి' అని అదేశించగా, విద్యార్థులు చెక్కదూలాలు ధరించి రాళ్లు, సిమెంట్ ముక్కలు విసురుతూ పోలీసులపై లంఘించారు.

(ప్రతిగా పోలీసులు బాష్పవాయువు గుండ్లను (ప్రయోగించారు.

(శీ శాటో వాషింగ్టన్ యాత్రకు విరమణ తెలపడానికి సుమారు 4 వేలమంది విద్యార్థులు మావో అనుకూల కమ్యూనిస్టులు పన్నాగం చేయగా, విమానాశ్రయానికి వెళ్లే రోడ్డుపైన కీలకస్థలాల్లో 7 వేలమంది పోలీసులు కాపలా ఉంచబడ్డారు. వందలాది తదితర కీలక (ప్రాంతాలను ముళ్ల తీగెల కంచెతో మూసివేయడం జరిగింది.

అనుమానాస్పదంగా వున్న ఒక్క వస్తువులు కనిపించినవి వార్తలు రావడంవల్ల, ఏమ్బులెన్సు భర్యు, సోదరుడు వున్నారు.

తిరుపతి విద్యార్థినుల అనారోగ్యం

ఆందోళనకు ఆస్కారంలేదని ప్రిన్సిపాల్ వివరణ

విజయవాడ, నవంబరు 13: తిరుపతిలోని విద్యావతిమహిళా కళాశాల హాస్టల్లు విద్యార్థినులలో ఇద్దరు మాత్రమే నిరోధకాలతో బాధపడటం జరిగిందని, మిగిలినవారి విషయం అతి స్వల్పం

గంటల పంచాంగం

శ్రీప్లవనంగనామ సం. కార్తీకము. (తమోదరి) 1967సం. నవంబరు 14 మంగళవారం: మంగ : (రజోదయ) : తె. 5.7, దేవతి : రా. 7.56, వర్జ్యం : ఉ. 6.19 మొదలు 8.7 వరకు.

1967 సం. నవంబరు 15 బుధవారం. బుధ : పరుర్ద్ధశి : పూర్వా, అశ్విని : రా. 11.5, వర్జ్యం : సా. 6.33 మొదలు 8.21 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యుత్పయము తన మనంబునకగు ద
నొరులకు నవి సేయుమిని
పరాయణము పరమ ధర్మ పథములెల్లని
సుపాభారతము

శిష్టవంగనామ సం కార్తీకము. (తమోదరి) : మంగళవారం

భారతీయ క్రాంతిదళ్

— o —

భారతీయ క్రాంతిదళ్ అనే పేరుతో కొత్త అఖిల భారత రాజకీయపక్షం ఒకటి ఏర్పడింది. ఇండోర్‌లో జరిగిన ఈ క్రాంతిదళ్ సమావేశాలకు వచ్చిన ప్రతినిధులనుబట్టి మాత్రానే దక్షిణ రాష్ట్రాలనుంచి ముప్పై మంది ప్రతినిధులు మాత్రమే హాజరైనట్లు తెలుస్తుంది. వీరిలో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ నుంచి, 8 మంది తమిళనాడు నుంచి హాజరైనారు. మిగిలిన ప్రతినిధులు హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సాల నుంచి అధికంగా వచ్చారు దీనివలన ఈ ఏర్పడిన కొత్త పార్టీ స్వరూపం కొంత స్పష్టం కావడానికి వీలు కలుగుతున్నది.

క్రాంతిదళ్ కాంగ్రెసు నుంచి వేరుపడిన వారితో వేరేపార్టీగా ఈ పార్టీ ఏర్పడుతున్నందువల్ల, అదివరకే ఉనికిలోనుంటే పార్టీలు కొన్ని ఉన్నందువల్ల ఈ కొత్త పార్టీ స్వరూపం ఈ విధంగా తేలి వుండవచ్చు అయితే ముందు ముందు తన సొంత కృషిచేత ఈ పార్టీ ఇతర రాష్ట్రాలలో కూడా తగినంత పలుకుబడిని సంపాదించలేదని కాదు; సంపాదించవచ్చు కాని అప్పుడే ఈ పార్టీలో అనుసరించదగు కార్యక్రమంపై తగాదాలు ఏర్పడిన ధోరణులు కనిపిస్తున్నాయి. పశ్చిమబెంగాల్ విషయం తీసుకుంటే, అచ్చట ఈ పార్టీ అనుబంధ శాఖ అయిన బంగ్లా కాంగ్రెసులో ఈ ఇండోర్ సభలకు ముందే చీలికలు ఏర్పడ్డాయి. ఆ విభేదాలు నర్దుబాటు చేయడానికి అప్పుడు కృషి జరుగుతుంది. కాని ఇండోర్‌లో జరిగిన సభల సందర్భంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఉభయ వర్గాల మనుష్యులు కొట్టుకోవడం వరకు రావడం చూస్తే, ఈ విభేదాలు సిద్ధాంతి సంబంధమైనవని ఒక్కటే గాక, వ్యక్తిగతమైనవని కూడా భావించడానికి ఆస్కారం ఏర్పడుతున్నది.

ఈ జరిగిన సభలో ఆమోదించిన తీర్మానాలు, జరిగిన చర్చలు చేయబడిన ప్రసంగాలను బట్టి చూస్తే ఈ పార్టీ ప్రజాస్వామ్య సోషలిజంను గాంధీ మార్గాన్నే అనుసరిస్తుంది. అతివాదులతో గాని, మితవాదులతో గాని పొత్తు పెట్టుకోదు. అట్లా పొత్తు పెట్టుకోకుండా దేశాన్ని రక్షించడానికి పూనిక వహిస్తుంది. ఇక తక్కిన కార్యక్రమంలో భూమి స్థిరీకరణ, ఆహార ధాన్యాల సేకరణ ఎంపిణి మొదలైన విషయాలు, దున్నే వారికి భూమి ఇవ్వడాలు మొదలైన అంశాలు అన్నీ వున్నాయి. ఇది అంతా చూస్తే కాంగ్రెసు మొదలైన కొన్ని సామ్యవాదపు మొగ్గుదలలకు వీరికీ అట్టే తేడా కనిపించడం లేదు.

ఇప్పుడు ఈ పార్టీ కొన్ని కొన్ని విషయాలను కాంగ్రెసును గురించి చెప్పినంత స్పష్టంగా చెప్పలేదు కాంగ్రెసుతో కలసి ఏ పని చెయ్యకి పోవడం అనేది ఈ పార్టీ లక్ష్యం కావచ్చు. కాని రాజకీయాలలో ఉపాయమే గాని స్థిర పద్ధతి అంటూ ఉండదు. అధికారంలోనికి రావడం కోసం కమ్యూనిస్టులేగు, ఇంకా ఇతరులేమి తమను వదిలి అనేక పార్టీలతో చేతులు కలుపుతున్నారు. ఇప్పుడు ఈ క్రాంతిదళ్‌లో చేరిన ఆయా రాష్ట్రాల ఎమ్మెలు కూడా అధికారంలో ఆయా పార్టీలతో చేతులుకలిపి నిలబడుతున్నాయి బహుశా ఎంకులంగా రాజకీయ వ్యవస్థ ఏర్పడినప్పుడు ఇట్లానే జరుగుతుంది. అందువల్ల కాంగ్రెసుపై ద్వేషంతో ఒక పార్టీ బయలుదేరడం దూరాలోచనమైనది. రాజనీతిని కాని వ్యక్తిం చెయ్యదు.

ఈ కొత్త పార్టీ దేశంలో ఏయే ఎజెండాలను మితవాద ఎజెండాలుగా లెక్కవేస్తున్నది? ఏయే ఎజెండాలను అతివాద ఎజెండాలుగా లెక్కవేస్తున్నది? ఈ విషయం ఈ పార్టీ తీర్మానాలలో గాని, ప్రసంగాలలో గాని స్పష్టంగా తెలుపబడలేదు. దేశంలో ఉన్న పరిస్థితులబట్టి, రాజకీయ ఎజెండాల స్వరూప స్వభావాలనుబట్టి ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పడం అవసరం. ఆయా రాజకీయ ఎజెండాల కార్యక్రమాలు నిబంధనాంశాలు చూస్తే వానిలో సామ్యవాదం అన్నదానిలో చెప్పబడే పద్ధతులూ వుంటున్నాయి; కానివీ ఉంటున్నాయి. మహాత్మాగాంధీ చెప్పినవీ ఉంటున్నాయి; చెప్పనివీ ఉంటున్నాయి. అందువల్లనే ఇటువంటి అతివాద మితవాద శిబ్బాలనునిర్వచించుకుండా అస్పష్టంగా వదిలిపెట్టి లాభం లేదు.

కమ్యూనిస్టులు, అతివాదులు. స్వతంత్ర, జనసంఘం వరకు కాంగ్రెసు ఈ పార్టీలన్నీ మితవాదానికి చెందినవి అంటే అప్పుడు ఈ క్రాంతిదళంవారు అప్పుడు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఆ అధికార పదవుల్లోంచి తప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు. పశ్చిమ బెంగాల్‌లో అతివాదికమ్యూనిస్టులతో బంగ్లా కాంగ్రెసు చేతులుకలిపి వ్యవహరిస్తున్నాయి. బీహార్‌లో జనసంఘం కూడా మంత్రివర్గంలో ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో సరే సరి అక్కడ జనసంఘం ప్రాబల్యం ఎక్కువ. ఈ పరిస్థితిలో ఈ కొత్త పార్టీ అస్పష్ట కార్యక్రమాలతో, నినాదాలతో గాక, స్పష్ట కార్యక్రమాలతో, నినాదాలతో ముందుకు నడవడం బాగుంటుంది అనిపిస్తుంది.

ఇప్పుడు దేశంలో రాజకీయ ఎజెండాలకు, న్యాయకులకు కొదువ లేదు. కాని ఈ రాజకీయ ఎజెండాలలో నేమి, నాయకులలో నేమి ఒక పెద్దలోటు ఏర్పడివున్నది. అది చెప్పినమాటకు, చేసే చేతికు సంబంధం లేకపోవడం అన్నది మహాత్మాగాంధీ రాజకీయాలలో ప్రవేశించి నప్పుడు మాటకు చేతికు అనుసంధానాన్ని కుదిర్చారు. ఆ తర్వాత అది లోపించి రాజకీయరంగం అస్తవ్యస్తం అయిపోయింది. ఇప్పుడు ఈ పార్టీ ఆ నిజాయితీని మాటకు చేతికు ఏకీభావాన్ని తనుసాధించగలిగితే దేశం ముందు కనిపించగలిగితే అప్పుడు తక్కిన పార్టీలకన్నా ఈ పార్టీ విశిష్టమైనది. ఈ పార్టీకి భవిష్యత్తు ఉన్నదని నిరూపణం చెప్పవచ్చు 'ఇజం'లవల్ల ఉత్తమ నాయకీకరణంవల్ల ఏపార్టీ పైకిరాదు. తాను ఆచరించగలనని వాగ్దానం చేస్తున్న కార్యక్రమాన్ని సుస్పష్టంగా అమలుపరచి ఫలితాలను చూపించినప్పుడు పైకి వస్తుంది.

యంత్రాంగం సరిగా లేనందు వలన పరిపాలన అసమర్థతకు కారణం

శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ వివరణ : కార్యక్రమాల అమలులోగల సాంకేతికబాధకాలు

బొంబాయి, నవంబరు 13 : అమలుపరచడానికి తగిన యంత్రాంగం ఉన్నదా లేదా, దాని శక్తిసామర్థ్యాలు ఏమిటి అన్న అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం కార్యక్రమాలను పెంపుపరచేయడమే నేటి పరిపాలనా యంత్రాంగంలోని అసమర్థతకు కారణమని పరిపాలనా నిబ్బంది కళాశాల అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

పరిపాలనా యంత్రాంగం - పెరుగుతున్న అసమర్థత అన్న అంశంపై శ్రీ దేశ్‌ముఖ్ ప్రసంగించారు. పరిపాలనా యంత్రాంగం నిబ్బంది కళాశాల సంఘం నిర్వహించిన సమావేశంలో శ్రీదేశ్‌ముఖ్ ముఖ్యఅతిథిగా వున్నారు. రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె. జా. అధ్యక్షత వహించారు.

నిర్ణయాలు తీసుకునే స్థాయిలో శక్తి సామర్థ్యాల లోపంవల్ల పరిస్థితి మరింతగా పెరిగిందని ఆయన అన్నారు.

ప్రస్తుత ప్రజాస్వామ్యంలో నిర్ణయాలు తీసుకునే ఎన్నికైన రాజకీయవేత్తలు సరియైన నిర్ణయాలు తీసుకునేవారు ఎక్కువగా ఉండడం లేదన్నారు.

సరైన వ్యక్తులతో జాతీయ ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న సూచనను ఆయన బలపరచారు.

విధానానికి సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకున్నవాటిని సత్వంగా త్వరితంగా అమలు పరచడంలో ఆటంకాలు ఉంటాయని వివరించి ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అన్నారు.

ఒక ప్రత్యేక పార్శ్వంలో నడవడానికి పరిపాలనా యంత్రాంగంపై రాజకీయ పత్రికలు కూడా ఉంటుండన్నారు.

విధానాన్ని యథాతథంగా అమలు జరపడం కాక మంత్రిగారు ఏమి కోరుకున్నారో అని తెలుసుకొని తదనుసారం అధికారులు నడవవలసివస్తున్నదన్నారు.

పరిపాలనా యంత్రాంగలోని అధికారులు బాధ్యతను బకరుసుంచి పరోక్షంపైకి నెట్టడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వ రంగంలోని సంస్థలలో కూడా పరిస్థితి అంతే ఉన్నదన్నారు. తాము నిర్ణయించిన దానిని సరిగా అమలు జరిపే వ్యక్తులు ఉన్నారా అన్న విషయం పరిశీలించకోకుండా తమ నిర్ణయాలు అమలుగా చూచుకోవాలన్నారు.

మంత్రివర్గం నిర్ణయాలు సరిగా అమలు జరగేవిధంగా మంత్రివర్గ కార్యదర్శి వివిధ శాఖల కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని శ్రీ దేశ్‌ముఖ్ సూచించారు.

ప్రభుత్వ శాఖలలో మూడారకాలవారు ఉన్నారన్నారు. కష్టపడి చిత్తశుద్ధితో పని చేసేవారు. అధికారులలో వీరు మొదటి రకం. అవినీతికి, లంచగొండితనానికి అలవాటు పడిన వారు రెండవరకం. మూడవరకం ఎటువీలుగా ఉంటే అటు నడవేవారు. వీరు చాలా ఎక్కువ మంది. వీరికి సరయిన నాయకత్వం ఉండాలని శ్రీ దేశ్‌ముఖ్ వివరించారు. వాంఛనీయమైన దానికి ఆచరణీయమైన దానికి మధ్య సంబంధం ఉన్నట్లు గోచరించనందువల్ల చిక్కు ఏర్పడుతున్నట్లు శ్రీ దేశ్‌ముఖ్ పేర్కొన్నారు.

—o:o—

న్యూఢిల్లీ, నవంబరు 10: వ్యాయవ్య బొంబాయి పార్లమెంటరీ నియోజక వర్గంలో పోలయి గ్రామపంచాయితీ పత్రాలు పట్టించిన, మలాడ్, బోరివలి కేంద్రాలలో చెప్పకుండా బ్యాలెట్ పత్రాలన్నింటిని బొంబాయి హైకోర్టువారు ప్రాథమిక పరిశీలనలోనే పక్కకు పెట్టినట్లు సుప్రీం కోర్టు సోమవారం తీర్పు ఇచ్చింది.

పరిశీలనలో పోలయిన గ్రామపంచాయితీ పత్రాలను అభ్యర్థులకు మొదటగా పట్టిన పోట్లకు చేరాలన్నారు

ఆంధ్ర జాతీయ జౌళి కార్మికుల కోర్కెలు

యూనియన్ తీర్మానాలు : నిరాహారదీక్షకు ఇద్దరి సంసిద్ధత

గుంటూరు, నవంబరు 9—రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సమక్షంలో గత జనవరి 11 వ తేదీన జరిగిన సంయుక్త సమావేశంలో, అంగీకరించిన ప్రకారం, గుంటూరు, ఆంధ్ర సహకార నూలు మిల్లు, మేనేజ్‌మెంటువారు కార్మికులకు 21 రోజులకు జీతాలను నెలకు 20 లోగా చెల్లించాలని కోరుతూ, ఆంధ్ర జాతీయ నూలు మిల్లు కార్మికుల యూనియన్, గుంటూరు ఇటీవల జరిగిన సమావేశంలో తీర్మానించింది.

అక్రమంగా చేసిన ప్రమోషనులను వెంటనే నెంటనే రద్దు చేయాలనీ, పీనిలూరిట్ అమలుపరిచి మాత్రమే ప్రమోషనులు, యూనియన్‌కు సంబంధించిన జాయింట్ కమిటీతో సంప్రదించి, జరుపు ఇదాలనీ మధ్యే తీర్మానం సమావేశం అగ్రహించింది. ఈ కోర్కెలు, ఇంకా కొన్ని గత కోర్కెలు సవంబరు 20 వ తేదీలోగా పరిష్కరించని పక్షంలో, ఆ లోగా సమ్మెకు దిగవలసి వస్తుందని, శ్రీ ఎస్. ఎ. రామస్వామి, శ్రీ సి. రామసామి నాయుడు, నిరవధిక దీక్ష ప్రారంభించవలసి వస్తుందని, సమ్మెకు తీర్మానం చేయబడింది. ఈ తీర్మానాలను మిల్లు మేనేజింగ్ డైరెక్టరుకు యూనియన్ అందజేయడం జరిగింది.

కోయంబత్తూరు అవార్డు ప్రకారం, కార్మికుల ఇంటర్వెల్, స్థిరంగా నిర్ధారణ అయిపోయినదనీ, పాత బాకీలు నిలుపుదలచేయనీ, బోనస్‌లో వివాదాలు అగకుండా ఒక పద్ధతి నిర్ణయించాలనీ, ప్రాయోగిక పద్ధతిలో సూడు యంత్రాలతో పని చేయించాలనీ, కోయంబత్తూరు అవార్డు ప్రకారం బోనస్సు, మెడికల్ సౌలతు సెలవులు, అనే అవార్డు ప్రకారం లీవ్‌ల జీతాలు గ్రేడ్‌వారీగా జనవరి 2 నుంచి ఒకటవతేదీ నెంటనే చెల్లించాలని, సమావేశం వివిధ తీర్మానాల్లో కోరింది.

ప్రదేశ్ కాంగ్రెస్ ఉదయ వర్గాల జాబితా

(1 వ పేజీ తరువాయి)

ఉన్నా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ సభ్యులలో దాన్ని పాటించినవారం లేనిచో నిరు భావిస్తున్నామనీ దీనిపై పర్యవసానాలపై ఆలోచించి లేదనీ కూడా భావిస్తున్నామని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ఉదయవర్గాలకు అవార్డు రావడానికి తమ పేరు రూపొందించినప్పుడు తమ శ్రీ పీడతల రంగారెడ్డి యువర్గాల వారుకుల పరిపాలన్ని పెంచాయని. నిష్కర్షగా నిజాం పీర్యడిన పాట ఏ. జి. పి. సి. పరిశీలకులు శ్రీ లలితోసేన్ జోక్యం చేసుకున్నారని, నిష్కర్షగా జాబితాలో శ్రీ లలిత్‌సేన్, రంగారెడ్డి, తమసుంతకం చేయమనికూడా డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనలు ప్రతిపదికగా కాంగ్రెసులో ఐకమత్యానికి సామరస్య భావాన్ని ఏర్పరచే ఆదర్శానికి దృష్టిలో ఉంచుకుని జాబితా తయారు చేశామని, అయిన పలుమారులు ప్రయత్నం చేశారు. ఈ ఒప్పందం అమలుకు కాంగ్రెసు వారులు సహకరిస్తారని, ఎమ్మెలు తమ పక్కలు ఉండవని ఆశిస్తున్నామని కూడా డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

తమ కోర్కెం లేకుండా పార్టీ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని ఇరువు భావంలో ఉభయవర్గాల నాయకులు రాజీని సాధించడానికు వారి సంపదని, యింకుకు ఎవరు కారకులయినా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని, డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ పీడతల రంగారెడ్డి గార్లను అభినందిస్తున్నామని శ్రీ లలితోసేన్ అన్నారు. ఈ విధమైన సలహాలతో కూడా కొనసాగించుకుంటూ పర్యవసాన్ని చక్కని స్థితి సంపాదించి ఏర్పడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీలో అని శ్రీ సేన్ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి లండన్ నుంచిరాగానే తాము యిక్కడికి మిగిలిన కార్యక్రమం పూర్తి చేయడానికి బయలుదేరుతామని అయన చెప్పారు.

శ్రీ కాకాని శ్రీ లలితోసేన్‌కు మీటింగ్‌లో ధన్యవాదాలు తెల్పిన అనంతరం పర్యవసాన సమావేశం వాయిదాపడింది.

పజల మనిషి శ్రీ నెహ్రూ

నెహ్రూబండిలుని పేరు హిమాలయాల పెత్తనంగానదిపిలే భారత దేశంలో అంతర్యాంగ, చిరంతనంగా ఉండిపోతుంది. గాంధీజీ, నెహ్రూ ఇరువయ్యో శతాబ్దంలో భారత దేశానికి అధికంగా మహా నాయకులు. కలా పధుతుడది తమ హృదయంతో విశిష్ట వాయకత్వంలో యువపురుషులయ్యారు. ఒకరు బుద్ధుని జన్మదినికి రాస్తే మరొకరు అధునిక లోకానికి అందరారు.

నాయకులు ఎందరైనా ఉండవచ్చు. అయితే నిఖిలవిశ్వాన్ని ఏక కుటుంబంగా భావించి పరుగులూ విశాల హృదయంతో ప్రేమించగల వ్యక్తిత్వం కొద్దిమందికే వుంటుంది. లెనిన్, గాంధీజీ, నెహ్రూ లాంటివారు. వారు మొదటి లక్షణం.

శ్రమజీవులను సైతం ప్రేమించిన వ్యక్తి

ఈ ఉదయం చూడండి. పందొమ్మిది సంవత్సరాల క్రితం నెహ్రూ ఉన్నత, మద్రాసు రాష్ట్రాలు పర్యటించారు. కటక్, మదురై ప్రాంతం పర్యటనప్పటికి మధ్యాహ్నం రెండు గంటలయింది. అందరికి ఆకలి. పనిలేక మునగ చేస్తున్నారు. కాంగ్రెసు వారికి భోజనాలు ఏర్పాటయినవి. నెహ్రూజీ యిది చూశారు అక్కడకు వెళ్లారు. అయనకు కనిపించారు. నెహ్రూజీ ఉన్నపాలను యథాతథంగా దోచ్ చేసుకుని ప్రభుత్వానికి పంపించడానికి వీరు నవ్వారు. వాళ్ల మొహాలు చూసి నట్టుటికి ఆయనకు బాధేసింది.. వాళ్లకు కూడా భోజనం పెట్టండి అన్నారు. ప్రముఖ కాంగ్రెసువారి బిరాయన నెహ్రూజీ వారించబోయారు. వాళ్ల పరిస్థితుల్ని వివరించి చెప్పారు. అయినా తోసిలేదు. తీరిన కోరికలతో తీరని కోరికలతోనున్నవారితో ఆదరించడంతో ఉన్నదాన్ని సమానం ఆయన హృదయపుటంచులతో ప్రేమించారు.

వైయక్తికంగా కవి, సమష్టిగా కవి ఎక్కడ దుఃఖం ఉన్నా, అన్యాయం ఉన్నా అయన చలించేవారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామం లొరిలోల్లో ఫాసిస్టు నియంతల దుశ్చర్యలు వల్ల అయన భావాలు ఇందుకు తార్కాణం. మానవ వాదు అందరికి అయనకయింపు అపారమైన విశ్వాసం. "గాంధీజీ జాతుడిగా, ఇండియా నాయకుడిగా అణ్యక్రమ నిషేధానికి మీరు కృషి చేయాలి. ఏ యుద్ధ కూటంలో చేరకుండా శాంతికొసం కృషిచేసే మీరు ఈ పనిచేయాలి. మీ దేశం శాంతి ప్రియ అనాది సంచీ. ఇనాళ ప్రపంచం అప్పటిదుగులు చేస్తున్నా, కడ్డి కాలంలో తిరిగి గాంధీజీ, నెహ్రూ మాటకులు విశ్వ తుల్యం" అని పద్నాలుగేళ్ల క్రితం చెప్పినవి అన్నారు.

భారతదేశ రైతులంటే అయనకు ఎంత ప్రేమో కన్నీటిపర్యంతమయింది. అయన పిలువాలో కూడా భారతదేశ పితాత్మ్యం చిత్తాత్మాన్ని రాల్పుతని చెప్పడం ఈ ప్రేమకు నిదర్శనం వ్యక్తం చేస్తున్నది. తొలిసారిగా అయన రైతులను కలుసుకోవడం సలహా అయనకు ఏర్పడ్డ క్షణం. "ఆ రైతుల దైన్యమూ, కృతజ్ఞతా భావమూ చూస్తే నాకు సిగ్గూ, బాధా కలిగాయి. నగర చిత్తంలోని రాజకీయాలు ఈ అసిక అల్పమైన జనాళని విస్మరిస్తున్నందుకు సిగ్గూ, వారి దారిద్ర్యాన్ని చూస్తే బాధా కలిగాయి. అప్పుడప్పుడు వారిని సందర్శించే సమయం అంటే వారికి గల సమస్యలు నన్ను ఒక కొత్త బాధ్యతతో నిండిపోతుంది అయింది. 'అని నెహ్రూ తన అత్మకథలో రాసారు.

భయం, బానిసతనం, అజ్ఞానం, అవిశ్వాసం, అంధకారం, అలసత ఇవి బాలలో భయంకర లోపాలని అయన దృఢ విశ్వాసం.

అందుకే స్వాతంత్ర్యానంతరం దేశం రూపురేఖలు మార్చేయడానికి అయన కంకణం కట్టుకున్నారు. ప్రజాస్వామ్య విధుల ప్రతిష్ఠనిలబెట్టడం సాధ్యమయ్యాయి. రాష్ట్రీయ సరిహద్దులు ఎవ్వరూ సవరిస్తారో దేశాన్ని విడదీసి వేయడం సమాజం. నిజానికి నిలువలేని ఇది ప్రజాస్వామ్యం అని చెప్పిన మహా వ్యక్తి అయనే.

పంచాయితీ రాజ్యం ద్వారా సమాజ సమానం కలుగుతుందని అయన విశ్వాసం. మన పల్లె సీమలో కోట్లాది సామాన్య ప్రజలు ఎండలకు, వానకు కష్టపడి పని చేస్తుంటారు. అందులో ఏ పనికి ఆ పనే నిదిడిగా జరుగుతుంటే కలిగే ఫలితం తక్కువ. గ్రామ స్థాయం అన్ని పొంగులలో కలసి పాడాలంటే అన్ని రంగాలలో కలసి పని జరగాలి. సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సమస్యలు పెద్దలలో కార్యక్రమంతయారు చేసుకోవాలి. పంచాయితీరాజ్య కార్యక్రమ లక్ష్యం అదేనే, సమాజం ముందడుగు వేయుటకే విజయం లభించగలదని నెహ్రూజీ చెప్పారు. మన రాష్ట్రంలో పంచాయితీ రాజ్యం ఎంతో ప్రయోజనకరమైనదని అయన అభిప్రాయపడ్డారు. ఆయన పర్యటనలో ఎక్కడ ఎవరు ఎదురుపడినా ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పేవారు. ఆ సందర్భంలో ఎవరైనా ఎదురుపడి

పశ్చిమ బెంగాల్‌లో కబీర్, ముఖర్జీ వర్గాలమధ్య సఖ్యత

సామరస్యపూర్వకంగా విభేదాల పరిష్కారం: క్రాంతిదళ్ అధ్యక్షుడు సిన్హా వెల్లడి

ఇండోర్, నవంబర్ 12 :

భారతీయ క్రాంతిదళ్‌కు చెందిన పశ్చిమ బెంగాల్ విభాగంలో అజయ్ ముఖర్జీ వర్గానికి, హుమయూన్ కబీర్ వర్గానికి మధ్య సఖ్యత కుదిరినట్టు తెలుస్తున్నది.

నేడు భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా సమక్షంలో శ్రీ కబీర్, శ్రీ అజయ్ ముఖర్జీలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సమావేశానికు పాలక పక్ష ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య సిన్హా ఒక ప్రకటన చేస్తూ, ఈ ఉభయ వర్గాల నాయకులు కూడా భారతీయ క్రాంతి దళ్‌కు ముఖ్యులేనని, వీరి మధ్య కల విభేదాల భార్య భర్తల మధ్య కల విభేదాల వంటివని అన్నారు. ఇవి "విడాకులలో" అంతకంటే, పరిష్కారం కుదరనంత సుదీర్ఘ హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు.

ఇది ఇలా ఉండగా పశ్చిమ బెంగాల్ పార్టీలో రెండు వర్గాల మధ్య విభేదాలను పరిష్కరించడానికి భారతీయ క్రాంతిదళ్ సారథ్య సంఘంలో ఏర్పాటు చేయబడిన అయిదు గురు సభ్యులకల సంఘాన్ని, తన రాజీనామాపై నవంబర్ 30వ తేదీలోగా పార్టీ కేంద్ర నాయకత్వానికి వివరిక సమర్పించవలసిందిగా కోరడం జరిగినట్టు తెలుస్తున్నది. అయితే రెండవ వర్గాలు కూడా ఇంకా తమ వైఖరులను సూర్యుక్ లేదని కూడా తెలుస్తున్నది.

సమస్యలన్నిటిని మర్దతు లేకుండా పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం చేసేందుకుగాను రాష్ట్ర మంత్రివర్గం నుంచి శ్రీ అజయ్ ముఖర్జీ రాజీనామా చేయాలని కబీర్ వర్గం కోరుతున్నది.

భారతీయ క్రాంతిదళ్ నేడు తీవ్రమైన శత్రు జరిపిన అంతరగం ఇతర రాజకీయ పక్షాలపట్ల తమ వైఖరిని వ్యక్తం చేసే తీర్మానాన్ని ఆమోదించింది

జాతీయ శ్రేయస్సు: పరిరక్షణ పార్టీ లక్ష్యం

భారతీయ శ్రేయస్సు పరిరక్షించే ప్రయోజనాలు, ప్రతిపక్షాలు పారి నుంచి జాతిని పరిరక్షించే ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని మధ్యంతర ప్రభుత్వాలలో మంత్రివర్గాల పట్ల [illegible] వైఖరిని అవలంబిస్తుందని [illegible] పార్టీ అధ్యక్షుడు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా పునరుద్ఘాటించిన తర్వాత ఈ సవరణ తీర్మానం ప్రవేశపెట్టబడింది. డాక్టర్ హరికృష్ణ మెహతాబ్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, పొరుగువారి జోక్యం జరిపే కక్షిలో కాంగ్రెస్ వివరించవలసిన్నారు.

రతీయ క్రాంతి దళ్ అంతర్జాతీయ పరిస్థితిని గురించి ఒక మైత్రి చర్చలు జరపడానికి బదులు దేశీయ సమస్యల పరిష్కారం పట్ల అధిక శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు. దేశం దారిద్ర్యాన్ని నిర్మూలించి, స్వయం పోషకతా నిష్పాదించినప్పుడే విదేశాలలో ప్రతిష్ఠ ఇనుమడిస్తుం వి ఆయన అన్నారు.

పంజాబ్‌నా ంకుడు శ్రీ లాల్ జాజ్ నారాయణ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, ఇటీవల జరిగిన పార త్రిక ఎన్నికలు ప్రజాస్వామ్యం యొక్క బలాన్ని నిరూపించినవన్నారు గత పదిహేనేళ్లుగా కాంగ్రెస్ అనే క్యతకు గురి అవుతున్న ని అన్నారు.

శ్రీ హుమయూన్ కబీర్ మాట్లాడుతూ, జాతీయ క్రాంతిదళ్ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయం కాపాడ కాలదన్న లక్ష్యాన్ని వ్యక్తం చేశారు దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు విపరీతంగా ఉన్నవని, విభిన్న సిద్ధాంతాలు కల రాజకీయ పక్షాలు, వివిధ రాష్ట్రాలలో అధికారాన్ని పంచుకొంటున్నారని యన అన్నారు. దేశ సమైక్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు.

— —o:o—

శ్యాంప్రసాద్ ముఖర్జీ మెమోరియల్ చెడుగుడు పోటీలు

అవనిగడ్డ, నవంబరు 10: ఇటీవల శ్యాంప్రసాద్ ముఖర్జీ మెమోరియల్ చెడుగుడు పోటీలు దివి తాలూకా పర్ర చివర గ్రామములో జయప్రదంగా జరిగాయి. పోటీలలో పర్ర చివర 'ఏ' టీము విజేతలుగా, బొబ్బర్లంక టీము రన్నర్సుగా గెలుపొందారు.

గెలుపొందిన ఆటగాళ్లకు 27 సాయంత్రము జరిగిన బహిరంగ సభలో శ్రీ కొమరగిరి కృష్ణప్రసాదరావు బహుమతులను పంచిపెట్టారు. ఛాంపియన్ మెడల్‌ను శ్రీ కె. విజయేశ్వరయ్యకు ఇచ్చారు.

బహిరంగ సభలో శ్రీయుతులు భోగాది వెంకటేశ్వర పు చల్లగుళ్ళ సత్యనారాయణ చౌదరిగార్లు ఉపన్యసించారు.

సభకు శ్రీ భోగాది నారాయణమూర్తి అధ్యక్షత వహించారు.



విజయవాడలో రంజీట్రాఫీ క్రికెట్ పోటీలో పాల్గొన్న ఆంధ్ర మైసూరు జట్లు.

రంజీట్రోఫీ :

రెండవ ఇన్నింగ్స్‌లో ఆంధ్రచే 3 వికెట్లకు 197 పరుగులు

విజయవాడ, నవంబరు 13 : శుక్రవారం సీ. డబ్ల్యు. డీ., గ్రౌండ్‌లో ఆంధ్ర-మైసూరు జట్ల మధ్య జరుగుతున్నరంజీట్రాఫీ క్రికెట్ పోటీలో నేడు చివర రోజున లంచ్ విరామ సమయానికి ఆంధ్ర జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసింది.

రాం ప్రసాద్ 77, మహేంద్ర కుమార్ 82 పరుగులు చేసి ఇంకా బ్యాటింగ్ చేస్తున్నారు. ప్రభాకర్ రాజు 6 పరుగులుచేసి మహేంద్ర బవులింగ్‌లో అవుటయ్యాడు.

స్కోరు వివరాలు:—

రాం ప్రసాద్ బ్యాటింగ్ 78, శ్రీధర్ 1. సత్యదేవ్ 9, ప్రభాకర రాజు 6, మహేంద్ర కుమార్ బ్యాటింగ్ 82, అజయ్ పరుగులు 22.

వికెట్ల పతనం:—1—20, 2—36, 3—69.

బౌలింగ్ వివరాలు:—

పటేల్ 10—1—41—2.

విజయకుమార్ : 13- 3 30—0.

బహేంద్ర : 14—3—44—1.

నటరాజ్ : 9—4—29—0.

రామదాస్ : 6—1— 9—0.

ప్రపంచ కుస్తీ పోటీలు

న్యూఢిల్లీ, నవంబరు 13 : నిన్న శుక్రవారం జాతీయ స్టేడియంలో ప్రారంభమైన ప్రపంచ కుస్తీ పోటీలలో భారత్ పక్షాన పాల్గొన్న విజయాలు చూపుతున్నారు. 20 దేశాల పక్షాలకు చెందిన పోటీలకు నిన్న ప్రారంభోత్సవం రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు.

నిన్నటి పోటీల ఫలితాలు ఇవి : ఫ్లయ్ వెయిట్ : సుహమ్మద్ ఘోర్బాన్ (ఇరాన్) ప్లాస్టెంటిన్ హార్టినిన్ (మెక్సికో)ను వోడించారు. రిచర్డ్ సాండర్స్ (అమెరికా) క్రిస్ (పోలాండ్)ను వోడించారు. ఫెదర్ వెయిట్ : సుమతియారా (సింహళం)ను వోడించాడు జర్గన్ కేతీకోస్కీ (తూర్పు జర్మనీ) గంగనాట్ (ఫ్రాన్స్)ను వోడించాడు. వెయిట్ లిఫ్టరియన్ (రష్యా) పర్మపహ్సా (భారత్)ను వోడించాడు.

బాంటమ్ వెయిట్:—

మంజిత్ పెండిస్ (గ్రీటహాం) కామెట్ నాజిలీ (స్విట్జర్లండ్)ను వోడించాడు. బిషం బర్సింగ్ (భారత్) బోసెస్ స్టిస్‌ను వోడించాడు. పాపన్ పెవింగ్ (టర్కీ) కిమ్‌కూన్‌కి (కొరియా)ను వోడించాడు. రిచర్డ్ సాన్‌పెన్ (అమెరికా) బాంగా పట్టికోవ్ (బెల్జియా)ను వోడించాడు. తదమిచి తవాకా (జపాన్) అబుతలాబ్ తలేబి(ఇరాన్)ను వోడించాడు. న్యాగ్లి క్రిస్టియా (రుమేనియా) హోర్స్ట్ పేయర్ (తూర్పు జర్మనీ) వోడించాడు. అలీ ఎలిట్ (రష్యా) అనోసిరలాజబు (మెక్సికో)ను వోడించాడు. కోవాసి (పోలండ్) ఎస్. జబార్ మంగోలియా)ను వోడించాడు.

ఫెదర్ వెయిట్:—

హోంప్రకాశ్ (భారత్) సులూమ్‌పయర్ (ఇజిప్టు)ను వోడించాడు. ఎస్. జవు (మంగోలియా) టి. గోడ్సి (హాలెండ్) మధ్య పోటి డ్రా అయింది. పీటర్ కాజన్ (రుమేనియా) పయ్యుద్ అబాసి మధ్య పోటి డ్రా అయింది.

సమావేశంకి ముందు లుప్పుడు ఏమీ బయటపెట్టము, అని ముఖ్యమంత్రి చెప్పారు.

హర్యానాలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడకపోతే, చండిగఢ్, భక్రానంగల్ పంజాబ్‌కు పోయేవి. అప్పుడు, నీటికి, విద్యుత్తుకు చెప్పలేని కటకం హర్యానాలో ఏర్పడేది. కేంద్రమంత్రి అధ్యక్షతన కీలక భక్రా విషయంలో ఒక సంయుక్త బోర్డును తమను అంగీకరించామని చెప్పారు.

కేంద్రం అడ్డంకులు పెట్టినా, హరిజనులకు, కిసాన్‌లకు చిన్న పరిశ్రమలకు తమ ప్రభుత్వం ప్రయోజనం చేకూర్చిందని చెప్తూ, చెరుకు, పుతక ధాన్యాల ధరల పెంపు, హర్యానా బయట ముతక ధాన్యాలు విక్రయించుటకు, పరిశ్రమలకు, రైతులకు పర్మిట్‌లు లుచ్చే పద్ధతి, యీ వర్గాల ప్రయోజనం కోసం జరిపిన కొన్ని చర్యలు, అని రావు వివరించారు.

రాష్ట్ర మంత్రులు ప్రతాప్‌సింగ్ దౌల్తా శ్రీ హరిద్వారీలాల్, లోక్సభ సభాపతి శ్రీ మనోహర్ సింగ్, రాష్ట్ర వ్యవహార సహాయ మంత్రి శ్రీ మహిందర్, పార్లమెంటరీ కార్యదర్శి లాలాలి, ఉప మంత్రులు శ్రీ ముల్చాన్ సింగ్, శ్రీ జగజీత్‌సింగ్ పాలా, ఈ సభా రంగ సభలో మాట్లాడిన వారిలో ఉన్నారు.

సంక్రాంతికి ముళ్ళీ ఖాదీ రిబేటు

ఖాదీ ఎతి. దీపావళి

3.35 లక్షల ఖాదీ విక్రయం

విజయవాడ, నవంబరు 12: సంక్రాంతి పండుగ సందర్భంలో మరల 10 రోజుల పాటు ఖాదీపై రిబేటు అమ్మకాలు జరుగనున్నవని ఆంధ్రప్రదేశ్ ఖాదీగ్రామ పరిశ్రమల బోర్డు డిప్యూటీ చీఫ్‌ఎగ్జిక్యూటివ్ అధికారి (ఖాది) శ్రీ వి. రామకృష్ణయ్య ప్రకటనలో తెలిపారు.

అయితే లెంగాణా జిల్లాలలో యీ రిబేటు వుండదని అయిన ఆ ప్రకటనలో తెలియచేశారు.

గాంధిజయంతి, దీపావళి పండుగ సందర్భములో జరిగిన కృషిలో 33.5 లక్షల రూపాయల విలువగల ఖాదీని అమ్ముడు పోయిందని ఈ కృషి ద్వారా వినియోగదారుల అభిరుచులు తెలుసుకోటం జరిగిందని యిక ముందువారి అభిరుచులకు అనుగుణంగా ఖాదీని ఉత్పత్తి జరుగగలదని తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ యీ బోర్డు అధ్వర్యాన ఖాదీ పరిశ్రమలలో పనిచేయుచున్న అన్ని విభాగాలకు చెందిన సుమారు 70 వేల పని వారలు ఆంధ్రప్రజానీకం ఖాదీని ఉద్యమంలో ప్రదర్శించిన అనుకిలి అభిమానానికి కృతజ్ఞత తెలుపుతున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా వెంటిలేటింగ్ పోటీలు

రాజమండ్రి, నవంబర్ 11 : గౌతమీ వ్యాయామశాలకు అనుబంధమైన మొట్ట అయిదవ జేడీస జిల్లా స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ శరీర పౌష్ఠవ పోటీలు జరిగాయి. శ్రీ ఎస్. సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కన్నాన సుబ్బారావు స్వాగతంచెప్పారు. కళాశాల కార్యదర్శి శ్రీ అడ్డూరి నారాయణరావు పర్యవేక్షణ జరిపారు.

శరీరపౌష్ఠవ పోటీలో (శ్రీ ఎస్. సత్య నారాయణమూర్తి (కాకినాడ) ఉత్తమునిగా ఎన్నికయ్యారు.

బహుమతి ప్రదానోపన్యాసకి శ్రీ పోతుం వీరభద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ పాణ్డాడ చలపతిరావు ప్రసంగించారు.

శ్రీ అడ్డూరి నారాయణరావు వందన సమర్పణ చేశారు.

పోటీల ఫలితాలు

ఫ్లైవెయిటు: ప్రథమస్థానం : ఎస్. అక్కన్నరావు, ద్వితీయస్థానం: ఏ. అగస్త్యయ్య తృతీయస్థానం: పి. వెంకటేశ్వర్లు.

బాంటంవెయిటు: ప్రథమస్థానం కె. రామకృష్ణారెడ్డి, ద్వితీయస్థానం: జె. శ్రీనివాసరావు తృతీయస్థానం: కె. గింగిరెడ్డి.

ఫెదరువెయిటు: ప్రథమస్థానం: డి. భవరాజు, ద్వితీయస్థానం: సి. హెచ్. సోమరాజు, తృతీయస్థానం: ఆర్. ముద్దుకృష్ణ.

లైటువెయిటు: ప్రథమస్థానం: ఎం. కె. జీన్.

మిడిలు వెయిటు: ప్రథమస్థానం: పద సింహారావు, ద్వితీయస్థానం: ఎం. అబ్బాయి.

లైట్ హెవీ : ప్రథమస్థానం : పి. ఎస్. ప్రకాశరావు, ద్వితీయస్థానం: కె. వెంకటరావు.

హెవీ: ప్రథమస్థానం: డి. రామారావు.

శరీర పౌష్ఠవ పరీక్షలు: షిర్టుపెన్:—

ప్రథమస్థానం: సిహెచ్. రాము, ద్వితీయస్థానం: కె. వి. రామచంద్రుడు, తృతీయస్థానం: బి. భాస్కరరావు.

మిడిల్‌పెన్: ప్రథమస్థానం: ఎస్. సత్యనారాయణమూర్తి, ద్వితీయస్థానం: ఎం. కుమారస్వామి, తృతీయస్థానం: ఎస్. వి. సత్యనారాయణ.

పశ్చిమ సహారాపై ఆఫ్రో ఆసియన్ తీర్మానం

అమెరికా సహాయం నిరాకరణ బెదిరింపు

సమితి, న్యూయార్క్, నవంబర్ 11 :

పశ్చిమ సహారాయి మీద ఆఫ్రో ఆసియన్ ముసాయిదాకు అనుగుణంగా సమితి ఎదైనా చర్యలకు యత్నించేసే సమయంలో అమెరికా సహాయ నిరాకరణ చేయగలనే బెదిరింపును చేస్తున్నట్లు తెలుస్తోంది.

తన పరువు ప్రతిష్ఠలకు సంబంధించిన అంశంగా అమెరికా యీ విషయాన్ని తీసుకుని, తన తీర్మానానికి అనుగుణంగా యీ సమస్య పరిష్కారమార్గాన్ని రూపొందించాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలియవచ్చింది. తన వైఖరిని కొన్ని అరబ్ దేశాలకు కూడా తెలియచేసినట్లు, ఆ విధంగా ఆఫ్రో ఆసియన్ తీర్మానానికి వారి బలాన్ని తగ్గించాలని కృషి చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ వ్రాసింది.

అయితే అరబ్ రిపబ్లిక్, మొరాక్కోలు యీ విషయంలో తాము పట్టి సంప్రదింపులకు దిగబోమని యీ తీర్మానం విషయంలో అమెరికా ఏమి చెప్పదలుచుకున్న భారత్‌తో సంప్రదించారి అని ఖండితంగా చెప్పినేసిందట.

అమెరికా తీర్మానం మీద ఆసియన్ వైఖరి మీద యిక్కడి రాజకీయ వర్గాలవారి అభిప్రాయాలు యిలా వున్నాయి.

ఒకటి, అమెరికా యీ విషయాన్ని తన పరువు ప్రతిష్ఠలకు ముడి పెట్టుకొని తావత్తరుపడుతున్నది. రెండు, ఇజ్రాయిల్ పరిహారాలను నిర్వహించకపోతే ఇజ్రాయిలుకొన్ని అక్రమిత ప్రాంతాల్ని సంక్రమించకపోయేలాని ప్రయత్నం చేస్తున్నది.

జిల్లా ప్రతినిధులతో చెన్నారెడ్డి రంగారెడ్డి సమావేశాలు

హైదరాబాద్, నవంబరు 12 : కేంద్ర ఉక్కు శాఖామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, కంపెనీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి, శ్రీ అకబర్ హుసేన్‌లు రేపు ఇబ్రహీంపట్నం, ఫిర్జీపై బయలుదేరతారు.

కేంద్ర మంత్రులు రేపుపురా నేడే ఢిల్లీకి వెళ్లవలసి ఉంది. అయితే కాంగ్రెసు అధ్యక్షుడు ఎన్నికల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం సమావేశం దృష్ట్యా వారు తమ ప్రయాణాన్ని ఒకరోజు పొడిగించుకున్నారు.

కాంగ్రెసులోని వివిధ సంస్థలకు ఎన్నికల ప్రక్రియ జాబితాలు తయారుచేసే నిమిత్తం రేపు వివిధ జిల్లాల ప్రతినిధులను కలిసికొనటానికై నేటి సాయంత్రం గాంధి భవన్‌లో డాక్టర్ శ్రీ చెన్నారెడ్డి, శ్రీ పీడల రంగారెడ్డి సేవియుంటారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘంలో పదకొండున్నర లక్షలమంది ప్రాథమిక సభ్యులు కలరు . 22 వేలమంది క్రియాశీల సభ్యులు కలరు .

డేవిస్ సెమిఫైనల్స్‌లో దక్షిణాఫ్రికా గెలుపు

బార్సెలోనా, నవంబర్ 12 : డేవిస్ కప్ చెల్లెంజ్ రౌండ్ పోటీలలో దక్షిణాఫ్రికా జట్టు భారత్‌పై 5—0 స్కోరు తేడాతో గెలుపొందింది. రెండు రివర్స్ సింగిల్స్, డబుల్స్ పోటీలన్నింటిలోను దక్షిణాఫ్రికా గెలిచింది. టిపర్ సింగిల్స్‌లో బాబ్ మహుద్ జైదీప్ ముఖర్జీని 6—1, 3—2, 6—3 స్కోరుతోను జెస్టీలీ రామనాథ కృష్ణన్‌ను 7—5, 6—4, 3—6, 6—3 స్కోరుతోను వోడించారు.

ఆసియన్ ఫుట్‌బాల్ పోటీలు భారత్‌పై బర్మా గెలుపు

రంగూన్, నవంబరు 13 : నేడిక్కడ ప్రారంభమైన ఆసియన్‌కప్ పట్టిమ మండలం ఫుట్‌బాల్ పోటీలలో బర్మాజట్టు భారత్‌పై 2—0 గోలుల తేడాతో గెలుపొందింది. ఆట ద్వితీయార్థంలో ఒకనిమిషంలోను , 40 నిమిషంలోను బర్మాకెండు గోలులుసాధించింది.

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాద్, నవంబరు 12 : అండర్ విశ్వవిద్యాలయాల ఫుట్‌బాల్ పోటీలలో పంజాబ్ జట్టు నేడు బెంగుళూరు జట్టును 2—0 గోలుల తేడాతో వోడించి సెమీ ఫైనల్సుకు చేరుకున్నది.

ఆట ద్వితీయార్థంలో సెంటర్ ఫార్వర్డ్ కోలాజస్‌సింగ్ రెండు గోలులు సాధించాడు. నవంబర్ 14న పంజాబ్ జట్టుతో జట్టు మధ్య ఫైనల్ పోటీ జరుగుతుంది.

దేశవ్యాప్తంగా మద్యనిషేధానికి చర్యలు తీసుకోవాలి

చండీఘర్ గోష్ఠిలో శ్రీ మొరార్జీ ఉద్ఘాటన

చండీఘర్, నవంబర్ 13: మద్యపానం పల్లపడించి చెడుమంచి ప్రజలను లక్ష్యించడానికి దేశం అంతటా మద్యపాన నిషేధం ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకోవడం అవసరమని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న సాయంత్రం పేర్కొన్నారు.

మద్యపాననిషేధం ఆచరణయోగ్యమైనదనీ, భారతదేశానికి అవసరమని ఆయన అన్నారు.

భాలజేంద్రలో 10, 15 శాతం జనాభా మాత్రమే మద్యం కలుగజేసే పదార్థాలను సేవిస్తున్నారని, పట్టణ దేశాలలో వాటి వాడకం చాలా ఎక్కువగా ఉన్నదని ఆయన చెప్పారన్నారు.

మద్యపాననిషేధానికి రాజ్యాంగంలో ఏర్పాటు కలదన్నారు. మద్యపాననిషేధంపై దేశజనాభిప్రాయం సేకరిస్తే సూటికి 80 మంది మద్యనిషేధాన్నిస్తారని అన్నారు.

మద్యం కలుగజేసే పదార్థాన్ని, పన్ను మంచును పరిగణించిన విధంగానే పరిగణించాలని ప్రపంచ వ్యాప్తంగా నిషేధించాలని అన్నారు.

మద్యపాన నిషేధాన్ని తొలగించి తద్వారా లభించే ఆదాయాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించ వచ్చునన్న వాదనను ప్రస్తావించి తమ ప్రజలు త్రాగి వాహనం కావడం ద్వారా ధనాన్ని సమకూర్చుకోవాలని రాష్ట్రప్రభుత్వాలు భావిస్తున్నాయా అని ఆయన ప్రశ్నించారు.

మద్యపాననిషేధం అమలులో ఉన్నమహారాష్ట్ర గుజరాత్, మద్రాసు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి మిగతా రాష్ట్రాల కంటే మెరుగుగా ఉన్నదని, ప్రజల పన్నులు బాగా చెల్లించడమే దీనికు కారణమని శ్రీ మొరార్జీ చెప్పారు. మద్యం అంటూ లక్ష్యమైతే ప్రభావం బాగా మత్తుమందులు చేసే మద్యాన్ని ఉపయోగిస్తారన్నారు. ఈ రోజులలో సవరాలకల స్త్రీలు కూడా మద్యం సేవిస్తున్నారు. పనిపాలే మద్యపానానికి అలవాటు పడితే దేశాన్ని భగవంతుడే కాపాడాలి అని ఆయన అన్నారు.

మద్యపాన నిషేధం కావాలని గట్టిగా చెప్పే వారితోతాము ఒకమాట ఉండకపోయినట్లయితే యీ పాటికి ప్రధానిని అయి ఉండేవాడినని కొందరు చెబుతున్నారని ప్రజలను త్రాగుడికి అనుమతించడం ద్వారా తాము పైకి రాదలచలేదని కూడా ఆయన విజయవరచారు. మద్యనిషేధం దేశంలో తరలోనే వస్తుందన్నారు. మద్యనిషేధం అమలుకోసం సంబంధించిన ప్రభుత్వాలను పడలించడం జరిగిందని పంజాబ్ హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ టేక్‌చంద్ చెప్పారు.

మద్యనిషేధంలేని రాష్ట్రాలలో మద్యపానాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పల్లపందు పలెనే మద్యపానాన్ని కూడా నిషేధించాలని డాక్టర్ డబ్ల్యు. ఎ. పరీఖ్ బిల్లు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల రిటైర్‌మెంటు

భువనం, నవంబరు 10— ఉపాధ్యాయుల ఉద్యోగ నిబంధన వయస్సును 58 నుంచి 55 సంవత్సరాలకు అమలుచేయవలసిందిగా, అన్ని జిల్లా పరిషత్తులకు, జిల్లా విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

నవంబరు 30 వ తేదీకి 55 ఏళ్లు నిండే ఉపాధ్యాయులను సర్వీసునుంచి రిటైరు చేయవలసిందిగా [illegible] కడ్డ అందిన తుది ఉత్తర్వులలో తెలియచేశారు.

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్యరైల్వేచే ప్రచురించబడి 1967 అక్టోబరు 1వ తేదీ నాటి అమలులో వున్న నెం. రేవ ఇంగ్లీషు కైమ్‌టేబుల్ నందు యిచ్చిన 'బారాలు' లో ఈ క్రింది సవరణలు గమనించగలరు.

కైమ్‌టేబుల్ పుట నెం 77.

కైమ్‌టేబుల్‌లో యిచ్చిన రేట్లకు బదులు ఈ క్రింది రేట్లను ప్రత్యామ్నాయముగా పరిగణించవలెను.

(ఎ) పాట్‌లోటి	(285 సి.సి.)	0 40పై	సెల్ఫటాక్సుఆదనము
(బి) కప్‌లోటి	(రెడిమేడ్ 200 సి.సి.)	0 18పై	
(సి) పాట్‌లోకాఫి	(285 సి.సి.)...	0 50పై	సెల్ఫటాక్సుఆదనము
(డి) కప్‌లోకాఫి	(రెడిమేడ్ 200సి.సి.)	0 25పై	

పుటలు 78 మరియు 79

78, 79 పుటలలో లంచ్/ డిన్నర్ (శాఖాహారము)కు బదులుగా జాబితాలో బి 'సి' అనే సమస్య "శేష" అని చేర్చుకొనవలెను.

80వ పుట.

'దక్షిణ రైల్వే'చే డైనింగ్ కార్లలో నిర్వహించబడుచున్న సర్వీస్" (ఇండియన్ స్టైల్) యొక్క ప్రస్తుత టారిఫ్‌ను ఈ క్రింది విధముగా మార్చుకొనగలరు

	డైనింగ్ / రెస్టరెంటు కార్లు
శాఖాహారము-దక్షిణాదివేళ్ళ ఉత్తరాది భోజనము	రు 1—86 పై
మాంసాహార భోజనము	రు 2—37 పై

II 'మద్రాసు రాష్ట్రము' అనే శీర్షిక క్రింద భోజనము సరళతా విషయములో అమర్చిన నిబంధనావళి యందు ఈ క్రింది విషయము చేర్చుకొనవలెను

'మద్రాస రాష్ట్రము'— భోజనములో పప్పు పట్టించబడదు

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్,

సికింద్రాబాద్

మీ డబ్బుకు ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

సందు రాచి.

భవిష్యత్తుకు నిల్వ చేయండి

పడ్డీ రేట్లు :

ఫిక్సెడ్ డిపాజిట్లు : సాలుకు 4 5/8% నుండి 7¾% డిపాజిట్ చేయు కాలపరిమితి మనుసరించి చెల్లింపబడును కాలమునకు ఎక్కువ రేటు పడ్డీ పన్నుంది.

సేవింగ్స్ అకౌంట్లు : సాలుకు 4% వంతున వెలవారి [illegible] చెల్లింపబడును. మొదట రు 5/— మాత్రమే సేవింగ్స్ ఖాతా ప్రారంభించవచ్చును. మీకు ఇష్టం [illegible] వీలున్నంత డబ్బు— రు 1/— అయిన సరే— [illegible]

రికరింగ్ డిపాజిట్లు : ఇవి వెలవారి చేతాలు గూడ [illegible] అనుకూలమైనవి. మీరు ఆర్. డి. ఖాతా రు. 5/— వంతున్నయినా వెంటనగు మొత్తాలలో ప్రారంభించి, సరళతల మనుసరించి, సాలుకు 6½% నుండి 7½% [illegible] పొందవచ్చును.

మా 115 బ్రాంచీలలో యిచ్చుచున్నా ఈ తోడి పథకాలు మీ ఖాతా ప్రారంభించండి

ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

(స్నేహపూర్వక సేవకు పేరుబడిసిన బ్యాంకు)

స్థాపితం : 1923

కె. ఎస్. దత్ చైర్మన్. టి ఆర్. భగవ[illegible] జనరల్ మేనేజర్.

ANDHRA BANK LTD.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - ప్రజాపనుల భాగము (ప్రాజెక్టుల విభాగము)

గోదావరి వ్యాలి సర్కిల్ — పోచంపాడు ప్రాజెక్ట్

టెండర్ ప్రకటన నెం. 4/ జి. వి. సి. / 67-68 మరియు తర్వాతి సవరణ తేది 16-10-67 నకు

సవరణ

టెండర్ ప్రకటన నెం. 4/ జి. వి. సి. /67—78 మరియు తర్వాతి సవరణ తేది 16—10—67 నకు ఈ క్రింది సవరణలు గమనించగలరు

క్ర. నెం.	పని వివరము	పనియొక్క అంచనా రూ.	టెండరు దలపాను రూపములో ఎర్నెస్టుమొత్తము రూ.	టెండర్ ప్రతులు వెల్లసేలు)కొక్కుతో (తిరిగివ్వబడనిది) రూ. పై.	పని పూర్తిచేయు కాల పరిమితి	అగ్రిమెంట్ విధానము	టెండరు తేదీ (సమయం 3 గంటలు)
1	2	3	4	5	6	7	8
1)	కైటు ఫ్లాంకు గొలుసు 251.265 నుండి గొలుసు 278.21 (మేజర్ డ్యామ్ మరియు ఆర్డ్వర్ డ్యామ్ బంక్షన్‌రోడ్డు) ఆర్. ఎల్ + 1056 నుండి + 1108 వరకు మట్టి కట్ట కట్టుట.	38.50 లక్షలు	96,250/-	40—80	42 నెలలు	లంప్‌సమ్	4—12—67
2)a	కైటు ఫ్లాంకు గొలుసు 278.21 నుండి గొలుసు 323.00 వరకు ఆర్. ఎల్. + 1056 నుండి + 1108 వరకు మట్టికట్ట కట్టుట	40.00 లక్షలు	100,000/-	40—80	42 నెలలు	లంప్‌సమ్	4—12—67
2)b	కైటు ఫ్లాంకు గొలుసు 323.00 నుండి గొలుసు 385.00 వరకు ఆర్. ఎల్. + 1056 నుండి + 1108 వరకు మట్టికట్ట కట్టుట	44.75 లక్షలు	111,875/-	40—80	42 నెలలు	లంప్‌సమ్	4—12—67

నోటు: టెండరు ప్రతులకొరకు వినతి పత్రములు తీసుకొనబడు తేది 20—11—67 వరకు పొడిగించబడినది. టెండర్లు తేది 22—11—67 నుండి ఇవ్వబడును. మొదటి టెండరు ప్రకటన ప్రకారం 2 వ పని కొరకు వినతి పత్రములు పంపబడిన కంట్రాక్టర్లు, అదనముగా రూ 40—80 పై రెండవ హామీకొక్క రెండు తీసుకొని చెల్లింపవలయును. టెండర్లు పిమ్మట వారు పంపవలయునని కోరినవారు రూ. 1—50 పై. అదనముగా పంపవలయును. అదనముగా రూ. 40—80 పై చెల్లింపవలె, [illegible] పైన చూపబడిన (2 a) పని కొరకు. మాత్రము యివ్వబడును. మిగత వివరములు టెండరు ప్రకటన నెం. 4/ [illegible]/ 67—68 ప్రకారమేయుండును

(సం) డి. సత్యనారాయణ[illegible]

గోదావరి వ్యాలి సర్కిలు, పోచంపాడు ప్రాజెక్టు

సూపరింటెండింగ్ ఇంజనీయరు, [illegible]

ఈనెల 8వ తేదీన మద్రాసులో జరిగిన రాష్ట్ర గృహనిర్మాణ మంత్రుల మహాసభను మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అణ్ణాదురై ప్రారంభించారు కేంద్రమంత్రి శ్రీ జగన్నాథరావు అస్వస్థత వహించారు.

పెట్టుబడులకు తగిన ప్రతిఫలం అవసరం

హైదరాబాద్ గోష్ఠిలో శ్రీ సోమాని వివరణ

హైదరాబాద్, నవంబరు 13 -

పెట్టుబడులపై తగిన ప్రతిఫలం ఉంటే దేశంలో ఆర్థిక పురోగమనం ఉంటుందని అఖిల భారత ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. డి. సోమాని నిన్న యిక్కడ పేర్కొన్నారు.

పరిశ్రమలు సమర్థవంతంగా పనిచేయడానికి త్వరితగతిని నిర్ణయాలు తీసుకోవాలని ఆర్థిక కార్యకలాపాల వికేంద్రీకరణ జరుగాలని ఆర్థిక వ్యవహారాలను సంబంధించినగోష్ఠికి అధ్యక్షత వహిస్తూ శ్రీ సోమాని చెప్పారు.

పారిశ్రామికోత్పత్తి ఆధునికమార్కెటింగ్ పరిజ్ఞానంవల్ల కలిగే ఉపయోగాన్ని ఆయన పేర్కొన్నారు.

ఇతర కార్యక్రమాల కారణంగా సమావేశానికి ప్రారంభోత్సవం కావించవలసిన కేంద్ర మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం కావించలేదు.

ప్రయివేటు సంస్థలకు రక్షణ, స్థిరత్వం, విషయంలో హామీ వుండాలని, ప్రయివేటు రంగం సమర్థవంతంగా పనిచేయడానికి ఆంక్షలను కట్టోళ్లను తొలగించాలని ఆహార ధాన్యాలవంటి కంట్రోలు వస్తువుల విషయంలో ప్రభుత్వ వాణిజ్య సంస్థతో స్వేచ్ఛగా పోటీచేయడానికి అనుమతించాలని ఆయన అన్నారు.

వ్యవసాయ కార్యకలాపాలకు ఇతోధికంగా అత్యధిక ప్రాధాన్యం యివ్వవలసిన అవసరాన్ని పేర్కొంటూ పారిశ్రామిక రంగాన్ని వెనకొట్టుకోవడంలో వ్యవసాయరంగాన్ని విస్మరించడం జరిగిందన్నారు.

ధాన్యాలపై గల అంతర్ రాష్ట్రరవాణా నిర్బంధాలవల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. త్వరితగతిని ఆహార ధాన్యాల రవాణా కొనసాగించకపోతే ఆర్థికంగా, రాజకీయంగా అవస్థలు ఏర్పడగల దన్నారు.

ఎక్కువ భూమిని పారులోకి తేవడంవల్ల అంతప్రయోజనంలేదని, ఎకరకు పండే ఎంట పెంపుదల కావాలని శ్రీ సోమాని చెప్పారు.

ఆధునిక సాంకేతిక, పరిశోధనాపరిజ్ఞానం ద్వారా వ్యవసాయానికి విధానంలో మార్పులరావాలని, నిల్వలకు సౌకర్యంకావాలని, పంపిణీ సౌకర్యకూడా బాగా ఉండాలని అన్నారు.

వాణిజ్య ఎంటలు పండించే ప్రదేశాలు జరుగాలన్నారు. నార, ప్రత్తి, చెరకు, పసుపుతో సంబంధించిన ఎంటలను ఎడం చేయాలన్నారు. తెలంగాణా కాఫీ తోటలపెంపు సమకూరిన పత్రములను ప్రస్తావించారు.

పరిస్థితిని పరిగా అవగాహన చేసుకుని వ్యవసాయ కార్యకలాపాలలో ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టనిదే సమస్యలు పరిష్కారం కావన్న అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

కొన్ని రాష్ట్రాలలో పారిశ్రామిక ప్రగతికు ముప్పు వాటిల్లడంవల్ల మామూలు పారిశ్రామిక కార్యకలాపాలు కూడా అసాధ్యం అయినాయన్నారు. ఉత్పత్తి దెబ్బతిన్నది.

కొన్ని రాజకీయ పార్టీలు శాంతి భద్రతలు లేకుండా ఉండేవిధానాన్ని అనుసరించడం వల్ల పారిశ్రామిక ప్రశాంతతకు, పారిశ్రామిక సంబంధాలకు అవరోధం కలిగిందని శ్రీ సోమాని అన్నారు. ప్రభుత్వానికి సమ్మెలు చేసిన పరకుకు నిమ్మదిగా డబ్బు చెల్లించడం, పెద్దమొత్తాలలో బిలులు చెల్లించవలసి ఉండడం అవాంఛనీయమైన పద్ధతిగా ఆయన పేర్కొన్నారు. పరిస్థితిని చక్కదిద్దడానికి కృషిచేయాలన్నారు.

రిజర్వుబ్యాంకువారు పరపతికి సంబంధించిన విధానాలను సడలించేటట్టు చూడాలన్నారు.

తీసుకున్న వనరులను ఆర్థిక రంగంలో తిరిగి ఉంచవలసిన అవసరాన్ని స్వేచ్ఛావాణిజ్య సంస్థ అధ్యక్షుడు శ్రీ మొరార్జీ దేశాయి వివరించారు.

అధిక పన్నులవల్ల, నిర్బంధపొదుపుకారణంగా వ్యాంకు డిపాజిట్ తగ్గినట్టున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో భయంకర క్షామపరిస్థితి

పెక్కులి, నవంబరు 12 : స్వతంత్రపార్టీ ఏర్పాటు చేసింది.

కరువు కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా నివారించుటకు ముందుగా జాగ్రత్త వహించుట.

పరిస్థితులు చేయిజారకముందే పై పదహారింటికి పూచీలు అవసరజరిపి, రాష్ట్రప్రమాద కరపరిస్థితుల నెదుర్కొనకపోతే ముప్పుమాటు సంభవించుచున్న విపత్తులనుండి ప్రభుత్వమే బాధ్యతవహించవలసియుండునని మనవిజేస్తూ యున్నాము.

సాలూరు తాలూకాలో దుర్భిక్షం

సాలూరు పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ జరజాపు నీలకంఠం ఇలా వ్రాస్తున్నారు : శ్రీకాకుళంజిల్లాలో సాలూరుతాలూకా చాలా వెనుకబడిన ప్రాంతం. ఈ తాలూకా అంతా వ్యవసాయం పూర్తిగా వర్షాధారముపై ఆధారపడియున్నది. గత సంవత్సరంకూడా వర్షాలు లేక పంటలు సరిగ్గా పండలేదు. ఈ సంవత్సరం కొద్దిపాటి వర్షాధారముతో నాట్లు వేసినా, అని సక్రమానికి వస్తున్న కాలంలో వర్షంలేక ఎండిపోయినవి. ఎనుపై వర్షమూ పడుతుంటే తీవ్రమైన కొద్దు పరిస్థితులు ఎదురైనవి. వాణిజ్య పంటలైన, జనుము, వేరుశనగపంటలు నీటి తడి లేక చాలావరకూ భూస్థితిలంకాబడిరైతు వరపడని దెబ్బతీసినవి. తమకు సంభవించిన దుర్భర పరిస్థితులను తలచుకుంటూ రైతులు మరీ క్రుంగిపోతున్నారు. ఇక్కడ వరి, చెరకుపంటలు కొంతలో కొంతయినా ఫలితానికి వస్తే కొంత లేరుక వచ్చున్న రైతుల ఆశలు నిరాశలైనవి. ఒక్కసారక రైతులు పంటలు పోయి దిక్కుతోచని అయోమయ పరిస్థితిలో విలవిల్లుంటే, మరొక ప్రక్క కూలీజనం కూలి లేక నిలువలేకపోతున్నారు. ఇక నోరులేని పశువులకు గ్రాసంపెట్టడానికికూడా గడలేని పరిస్థితులలో తాలూకా వ్యాప్తంగా కరువు కాటకాలు నిలయతాండవంచేస్తున్నది. ఇక క్రిసలవ సేగవలి అనకట్ట కాలువల ప్రక్కనున్న భూములైన పండి కొంత ఆధారముంటుంటుంన్న ప్రజలకూడా అడియాసలైనవి. ఈ అనకట్టు నిర్మించబడిన, నాటి నుంచి నేటివరకూ రైతులకు నీమాత్రం ఉపయోగపడలేదంటే అతిశయోక్తికాదు. ఈ మనుకబడిన తాలూకాలో ఇటువంటి నిరుపయోగకరమైన అనకట్టనునిర్మించి రైతులను సంతృప్తిపరచాలనుకున్నా ప్రభుత్వం తన ప్రజలకు నమ్మకద్రోహం తలపెట్టినట్లుగా భావించవలసి వస్తున్నది. ఈ అనకట్ట స్కీము సుమారు 6 వేల ఎకరాలకు నీరు లభ్యమవుతుందని ప్రభుత్వం వేసిన అంచనాలు సేరకు కాలువల క్రింద నున్న రైతులు తమ పంటపొలాలను కర కట్టించి, అప్పుల పాలైనారు. అయినా కాలువల్లో నీరు పారడం రైతులకు నీటిని ఉపయోగించడం ఈనాటికి జరుగలేదు. ప్రతిసారి ఈ అనకట్ట పేరులో రైతులు దెబ్బతింటూనే ఉన్నారు. గనుక ప్రభుత్వం ఈ అనకట్ట స్కీము ఎందుకు నివలమైనదో తగు నిపుణుల చేత పరిశీలించవలసి సరిగా కొరుతున్నాము.

ఇట్టిపరిస్థితిలో తాలూకాలోఆహారపరిస్థితి మరీఅధ్వాన్నంగావున్నది. కిరోసిన్ ప్రజలు మరీ ఇక్కట్టులు పడుతున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు చాలావరకు వస్తువులకు గురికాబడుతున్నారు. గనుక చౌక దుకాణాలను తెరవడం ప్రజలను ఆదుకోవలసినదిగా కోరుచున్నాం.

ఒక ప్రక్క పరిస్థితులు ఇట్లావుంటే ప్రభుత్వానికిరైతులు ఇవ్వవలసిన శిస్తులు వగైరా లోనులక్ సంస్థానికాధికారులు వత్తిడి చేస్తూ జప్తులు చేస్తామని బెదిరిస్తున్నారు. పంటలు పోయి, పరపతి నాశనమై కృంగిపోతున్న రైతాంగానికి గోరుచుట్టుపై రోకటిపోటులా గ్రామాధికారుల బెదరింపులు రైతుల గుండెలపై గొడ్డలి వరుకుగా తయారైనవి.

విధి వైపరీత్యంవలన సంభవించిన క్షామ పరిస్థితులను అరికట్టి సత్వరమే కరువు పనులను చేపట్టి ఈ సంవత్సరంచెల్లించవలసిన శిస్తులను, నీటి తీరువాలను, లోనులను ప్రస్తుతం నిలువుదలచేసి, దీర్ఘకాలిక బుణాలను మంజూరుచేసి ఇకముందు సకాలమునకు పరువులను, విత్తనాలను సమకూర్చి ఆదుకోవలసినదిగా కోరుచున్నాం.

మంత్రిమండలిని రద్దుచేసే అధికారం గవర్నర్‌కు లేదు

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఛటర్జీ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 12 : రాష్ట్రపతి తరపున వ్యవహరించేటందుకు, అది కూడా అత్యవసర అధికారాలతో మినహాయిస్తే, భారత రాజ్యాంగం కింద ఒక రాష్ట్ర గవర్నర్ మంత్రి మండలిని రద్దు చేయ వీలులేదని పార్లమెంటు సభ్యుడు, ప్రముఖ న్యాయవాది అయిన శ్రీ ఎన్. సి. ఛటర్జీ నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీ ఛటర్జీ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు : "శాసన సభ సమావేశం ఏర్పాటు చేసుకుందామని, ముఖ్యమంత్రి పై వోటింగ్ లేకుండను, ముఖ్యమంత్రికి శాసనసభ మెజారిటీ సభ్యుల మద్దతు లేదని తమ సంతృప్తి చెందినన్న కారణంతో మంత్రి మండలిని రద్దు చేయడానికి తమకు అధికారాలు కలవని గవర్నర్ పేర్కొంటే అది పార్లమెంటరీ ప్రజాస్వామ్యమువలిక సూత్రాలకు, భారత రాజ్యాంగం నిబంధనకు విరుద్ధంకాగలదు. ముఖ్యమంత్రికి లేక మంత్రివర్గ సభ్యులకు శాసనసభలో మెజారిటీ సభ్యుల మద్దతు లేని గవర్నర్ ఏ విధంగా సంతృప్తి చెందగలరు? రాజ్యాంగపర్యా ఏర్పాటైన మంత్రి వర్గాన్ని శాసనసభ తీర్పులేకుండా రద్దు చేయ వీలులేదు.

"తనకు అందిన సమాచారాన్నిబట్టి, రాష్ట్ర శాసనసభలోని కార్యక్రమాలనుబట్టి అధికార పక్షం లేక మిశ్రమ ప్రభుత్వం మెజారిటి కిల్పోయినట్టు గవర్నర్ భావిస్తే, అయిన "అల్పమైనారిటీ ప్రభుత్వాన్ని" రద్దు చేయవచ్చునని చెప్పి సూత్రం సమంజసమైనది. గవర్నర్ గలి కబుర్లపై ఆధారపడజాలరు. లేక సభ్యుల పార్టీ మార్పిడిని ఆధారంగా తీసుకొని పార్టీ బలాన్ని వూహించజాలరు.

"ముఖ్యమంత్రి మెజారిటి మద్దతు కోల్పోయారని తమ అనుకొన్నంతమాత్రాన మంత్రి మండలిని రద్దుచేసే అధికారం గవర్నర్‌కు ఇచ్చే నిబంధన ఏదీ రాజ్యాంగంలో లేదు. శాసనసభ తీర్పు ద్వారా మాత్రమే దీనిని నిర్ణయించాలి."

బి. ఇ. డిగ్రీ

పార్ట్ - II

సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి

పూర్తి పరీక్ష : 841.
సర్వేయింగ్ ii : 843.
స్ట్రక్చరల్ ఇంజనీరింగ్: 843.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

ఫస్ట్‌క్లాసు: లేరు.
సెకండ్‌క్లాసు: 846 847.
నెంబరు 846 ఎలెక్ట్రికల్ పవర్ ii లో కాక తక్కిన అన్ని సబ్జక్టులలోను ఉత్తీర్ణులైనారు.

ఆంధ్ర యూనివర్సిటీ :

బి.ఇ. పరీక్ష ఫలితాలు

వాల్తేరు. నవంబర్ 13 : 1967 సెప్టెంబరు అక్టోబరులో జరిగిన పరీక్షా ఫలితాలు :

బి ఇ V (ఇంటిగ్రేటెడ్) పరీక్ష

సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షనతో ఫస్ట్‌క్లాస్: లేరు.
ఫస్ట్‌క్లాస్ 648 650.
సెకండ్‌క్లాస్: 647 649.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్: లేరు.
ఫస్ట్‌క్లాస్ 654 59 61 63 65 67
సెకండ్‌క్లాస్: 651 52 53 56 58 62 68 69 70 71.

థియరీ—
ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్: 657.
ఎలెక్ట్రికల్ మెజర్‌మెంట్స్: 657
ఎలెక్ట్రికల్ పవర్‌స్టేషన్: 657 664
అల్టర్నేటింగ్ ఎలక్ట్రానిక్స్ ii : 657
ఎలక్ట్రికల్ మెషినరీ ii : 666
ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ii 657 664 666.
టెలిఫోనీ అండ్ యూటిలైజేషన్: 657 664
ఎలెక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్, వెంటిలేషన్ ii 657 664.
ప్రాక్టికల్
ఎలెక్ట్రికల్ మెషినరీ: 657 664
ఎలక్ట్రానిక్స్ అండ్ వీడియో: 657 666
నెంబరు 664 ఫలితం తరువాత ప్రకటించబడును.

మెకానికల్ ఇంజనీరింగ్

డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్: లేరు.
ఫస్ట్‌క్లాస్: 673.
సెకండ్‌క్లాస్ 675 677 679.

థియరీ
ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్: 678
థర్మోడైనామిక్స్ 678
ఇంజిన్ అండ్ టర్బో మెషినరీ: 678.
ప్రాక్టికల్ —
ఇండస్ట్రియల్ మెషినరీ అండ్ సిస్టమ్స్: 678
మెటలర్జీ అండ్ మెషిన్‌టూల్స్: 678
డిజైన్ ప్రాజెక్టు—వివాదాస్పదం: 678
672 676 నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్: లేరు.
ఫస్ట్‌క్లాస్: లేరు.
సెకండ్‌క్లాస్ 682.
నెం 680 ట్రాన్స్‌మిషన్ అండ్ ప్రొపగేషన్ (థియరీ) ప్రాజెక్టు అండ్ వివాదాస్పద (ప్రాక్టికల్స్) లో కాక తక్కిన సబ్జక్టులలో ఉత్తీర్ణులైనారు.

III/III బి ఇ డిగ్రీ

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్: లేరు.
ఫస్ట్‌క్లాస్: లేరు.
సెకండ్‌క్లాస్: 812.
నెంబరు 811 నెంబరు ఫలితం తరువాత ప్రకటించబడును.

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్ : లేరు.
ఫస్ట్‌క్లాస్: 813.
సెకండ్‌క్లాస్: 814 15 16 17 18 19 20 21 22 23 24 25.

ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్: లేరు.
ఫస్ట్‌క్లాస్: లేరు.
సెకండ్‌క్లాస్: 826 27 28 29 30 31 32.

సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షన్‌తో ఫస్ట్‌క్లాస్: లేరు.
ఫస్ట్‌క్లాస్: 833 35 39.
సెకండ్‌క్లాస్: 834 36 37 38.

ఓల్డ్ రెగ్యులేషన్స్

ఇంజనీరింగ్‌లో మొదటి ఎరీక్షి

పార్ట్ - II

ఫస్ట్‌క్లాస్: లేరు.
సెకండ్‌క్లాస్: 840

శరత్ రచనలు

బాపట్లలో సాహిత్య సభ

బాపట్ల, నవంబరు 12:—బాపట్ల పట్టణ సాహిత్య సాంస్కృతిక సమితి, ఆదివారం జరిగిన సాహిత్య సభలో శరత్ రచనల ప్రాశస్త్యం గురించి, ప్రముఖ రచయిత శ్రీ పసుపులేటి కోటేశ్వరరావు ప్రసంగించారు.

శరత్ పాత్రలు నిజజీవితంలో కనిపించే వ్యక్తులకు ప్రతిబింబాలని, వివరించారు. టాగోర్ పాత్రలు ఆదర్శప్రాయమైనవని, శరత్ పాత్రలు కవులకు గల భేదం చెబుతూ అయన పేర్కొన్నారు. కుమారి వి. విజయలక్ష్మి ఎం.ఎ. మర్యాదగా చేశారు. తెలుగు శ్రీ ఇస్మాయిల్ ఎం.ఎ. స్వాగతం చెప్పారు.

ఇది టాటా-ఫైసన్-రాలీస్ ఈడేర్పు వృక్షరాజము

ఈ బ్రెట్టుబోడి టాటా-ఫైసన్-రాలీస్ సంస్థకు చిహ్నము, దీనివేళ్లు భారతనేలలో లోతుగా పాతుకుపోయినవి. అశిష్టమైన యీ సంస్థ భారత కృషీవలునికి గొప్ప అండగా నిలిచి, అతని కష్టములలో ఆదుకొని, అతడు సమృద్ధిని, అభ్యుదయమును సాధించునట్లు అతని మార్గమును సరళము చేయుచున్నది

దీని కొమ్మలు దేశముయొక్క నలుమూలల అల్లుకొనిపోయిన రాలిస్ స్టాకిస్టులు, డీలరులకు ఉపమానము. ఈ కొలందల్వారా రాలిస్ కృషీవలుడు ఎక్కడున్నను అతనినిచేరి, అతని సమస్యల పరిష్కారములో సహకరించి, అతనికి గుణకరమైన తెగుళ్ళ నివారణ మందులు, ఎరువులు సమకూర్చి, సమృద్ధమైన పంటకోతకు సహాయపడుతున్నారు.

దీని ఫలములు టాటా-ఫైసన్-రాలీస్ వారి యుత్పత్తులను తీవ యోగించుట ద్వారా కృషీవలుడు పొందు సారవంతమును, సమృద్ధియునైన పంటలకు సూచకముగ నిలుచునవి. ఇదే కృషీవలుడు పొందు తుది ఫలము-కోరికల యీడేర్పు. ఈ వృక్షరాజము ఆ ఈడేర్పునకు ఉపమానము.

TATA FISON RALLIS TREE BRAND FERTILIZERS AND PESTICIDES



పనిలేని రిజిస్ట్రార్ ఆఫీసు

(ప్రత్యేక విలేఖరి)

పశ్చిమపట్నం, నవంబరు 12— దస్తావేజులు కొరత ఏర్పడినందున, అధికార పార్టీవారు వారికి కావలసిన దస్తావేజుల మొత్తం ముందుగా చెల్లించి ధరఖాస్తుపెట్టుకుంటేనే రిజిస్ట్రేషన్ చేయడం తెల్ల కాగితాలపై స్టాంపులు అంటించి సరఫరా చేస్తారని తమకు ప్రభుత్వం ప్రకటించటం జరిగినా అలాంటి ఉత్తర్వులు గాని, ఆ విధంగా అంటించేందుకు కావలసిన స్టాంపులు కూడా ఇక్కడకు సరఫరా కాలేదు. ఈ కారణంగా మామూలు రోజులుగా ఇక్కడి రిజిస్ట్రారు కార్యాలయానికి వచ్చే పార్టీలు లేనందున పనిలేక అది నిర్మానుష్యంగా వుంటున్నది.



మీరు విద్యుద్దీపములకై ఖర్చు పెట్టాలనుకొన్న డబ్బు ఎక్కువైనా లేక తక్కువైనా దానితో పూర్తి ఫలితములను పొందగలరు

ఎలాగో చూడండి :

మీ ప్రత్యేక అవసరములకు తగిన విద్యుద్దీపముల ఉపకరణములు ఎంచుకొనుటకు వీలుగా, రకరకాల ఉపకరణములను వివిధ ధరలలో ఒక్క ఫిలిప్స్ మాత్రమే అందచేయగలరు.

మీ సంస్థయొక్క ప్రత్యేకమైన అవసరములకు తగినట్లు పథకమువేసి విద్యుద్దీపమాల ఉపకరణములను అమర్చుకొంటే, మీరు డబ్బును ఆదాచేసుకోగలరు. ఇలా ఆదాచేసుకొనుటలో మరియు మీరు ఖర్చు చేయాలనుకొన్న డబ్బుతో ఎక్కువ పరిమాణములు పొందుటకు మీకు ఫిలిప్స్ వారు సహాయపడతారు. ఎందుకంటే, ఏ అవసరములకైనా, తగిన ఉపకరణములు, వాటిని శాస్త్రీయ పథకమువేసి అమర్చే పారిభాషిక పరిజ్ఞానము ఫిలిప్స్ వారికి కలదు.

అంతేకాదు, మీ శక్త్యానుసారము కొనుక్కోగలిగేలా యీ ఉపకరణములు వివిధ ధరలలో లభించేవి ఉన్నాయి. ఇవి కఠినమైన ప్రమాణములకు సరిపోయేట్లు మరియు మన దేశపు శీతోష్ణస్థితికి తగినట్లు ఉండేలా తయారుచేయబడినవి.

ఫిలిప్స్ ఉపకరణములలో కలిగే ప్రత్యేక లాభములు :

వాడుకలో పొదుపు : మరామత్తు ఖర్చులు, విడి భాగములు మార్చి పెట్టే ఖర్చులు తగ్గుతాయి. అంతేకాకుండా, పరియైన వెలుగు వలన పనివాళ్లు ఎక్కువ బాగుగా పనిచేస్తారు... మీ లాభములు పెరుగుతాయి.

నమ్మకమైన పని : మామూలు వాడకములో కంటె హెచ్చు కఠినమైన పరిస్థితులలో ఫిలిప్స్ విద్యుద్దీపములు పరీక్షింపబడినవి. కనుక అవి ఏ చిక్కు పరిస్థితులలోనైనా బాగుగా పనిచేస్తాయి.

ఎక్కువ వెలుగు మరియు చాల కాలము మన్నిక : ప్రతి విడి భాగము అంతర్జాతీయ ప్రమాణములకు కూడ మించి ఉండేలా తయారుచేయబడినవి.

మా ఉపకరణములను గురించిన పూర్తి వివరములు కావాలని వ్రాయండి.



ఒక విషయము మరవకండి. విద్యుద్దీపముల ఉపకరణములు ఎంత మంచివైనా బ్యూబులైట్లు కూడ మంచివి కాకపోతే ఏమీ లాభము లేదు. కనుక ఎల్లప్పుడూ ఫిలిప్స్ టిఎల్/హెచ్ పి ఎల్ బ్యూబులైట్లనే వాడండి. ఏక రీతిగా ఫ్లూరెసెంట్ కోటింగ్ ఉండుట వలన యీ బ్యూబులైట్లు చాల కాలము సమానమైన నిలువగలవు యిస్తాయి.

PHILIPS ఫిలిప్స్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor; S Sambhu Prasad Phone Vijayawada 5667 5226.